క్లుప్తంగా

మావుళ్లమ్మకు బంగారం సమర్పణ



శ్రీమావుళ్లమ్మవారికి బంగారం సమర్పిస్తున్న భక్తులు

భీమవరం (ప్రకాశంచౌక్): పట్టణ ఇలవేల్పు శ్రీమావుళ్లమ్మ అమ్మవారికి పట్టణానికి చెందిన మోటుపల్లి శ్రీనివాస్–రామలక్ష్మి దంపతులు 8 గ్రాముల బంగారాన్ని సమర్పించారు. వారికి ఆలయ అధికారులు రసీదు, అమ్మవారి ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో ధర్మ కర్త ముత్యాల వెంకట రామరావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కుముదవల్లిలో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం



కుమదవల్లిలో మొక్కలు పంపిణీ చేస్తున్న దృశ్యం

పాలకోడేరు: డాక్టర్ బీవీ రాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో విష్ణు ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం శనివారం కుముదవల్లిలో శిబిరం ప్రారంభించింది. కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ శిబిరంలో ఏడు రోజులపాటు గ్రామస్తులకు వివిధ సేవలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేశారు. సర్పంచ్ భూపతిరాజు వంశీకృష్ణంరాజు, డాక్టర్ డి.నాగేంద్రకుమార్, డాక్టర్ జె.వి.డి రామారావు, డాక్టర్ కె.గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

గూట్లపాడు రేవు నుంచి దొంగపిండి రోడ్డు మరమ్మతులు



కొత్తపూసలమర్రు వద్ద రోడ్డు మరమ్మత్తులు చేస్తున్న దృశ్యం

భీమవరం అర్బన్: మండలంలోని గూట్లపాడు రేవు నుంచి దొంగపిండి వరకు ఆర్‌అండ్‌బీ రోడ్డుకు మరమ్మత్తులు వేగంగా జరుగుతున్నాయి. గూట్లపాడు, కొత్తపూసలమర్రు, దొంగపిండి గ్రామాల మధ్య వెళ్లే ఈ రోడ్డు తీర ప్రాంతం కావడంతో వర్షాకాలంలో డ్రెయిన్లు ఉప్పొంగడంతో అక్కడక్కడ ధ్వంసమైంది. దీంతో ఈ ప్రాంత గ్రామస్తులు ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లడంతో రూ. 12 లక్షల నిధులు మంజూరు చేయడంతో ఈ రోడ్డు మరమ్మతులు జరుగుతున్నాయని ఆర్ అండ్‌బీ ఇన్‌చార్జి జేఈ శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. ఈ రోడ్డు మరమ్మతులు చేయడంపై గూట్లపాడు, కొత్తపూసలమర్రు, దొంగపిండి గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం



వీరవాసరంలో కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

వీరవాసరం: మండలంలోని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మండలంలోని తోలేరు హైస్కూల్లో డాక్టర్ ఎల్వీ ప్రసాద్ ఇనిస్ట్యూట్ వారితో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు నక్కా చైతన్య శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సంఘం తరపున ఇటువంటి మంచి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో వీరవల్లి దుర్గ భవాని, వీరవల్లి చంద్రశేఖర్, తోలేరు సర్పంచ్ వెంద్ర లీలా కృష్ణ, ఉప సర్పంచ్ బోగిరెడ్డి శ్రీనివాసరావు, కడియం సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక అభివృద్ధి



జక్కరం గ్రామంలోని క్రైస్తవ శ్మశానవాటికలో అభివృద్ధి పనులు చేస్తున్న దృశ్యం

కాళ్ల: జక్కరం గ్రామంలో క్రైస్తవ శ్మశానవాటిక అభివృద్ధి పనులు ఆదివారం చేపట్టారు. క్రైస్తవులు పవిత్రంగా జరుపుకునే ఈస్టర్ పండుగ సందర్భంగా శ్మశానవాటికలో ఉన్న సమాధులను సుందరంగా అలంకరిస్తారు. దీనిలో భాగంగా క్రైస్తవులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎస్ఆర్‌ఈజీఎస్ నిధులతో పనులు చేపట్టారు. శ్మశానంలో ఉన్న చెట్లు తొలగించి శుభ్రపరుస్తున్నట్లు ఉపసర్పంచ్ కూచంపూడి లక్ష్మిపతి రాజు తెలిపారు. గోగులమండ రవి, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు మోసాల అశోక్, సుందర్, దొండపాటి శేఖర్, పాము సత్యం పాల్గొన్నారు.

రైతుల వద్దకే సొసైటీ సేవలు

త్రిసభ్య కమిటీ చైర్మన్ ప్రసాదరాజు



సమావేశంలో మాట్లాడుతున్న త్రిసభ్య కమిటీ చైర్మన్ ప్రసాదరాజు



సమావేశంలో పాల్గొన్న రైతులు

కాళ్ల: సంఘం పరిధిలోని రైతుల వద్దకు నేరుగా వెళ్లి సొసైటీ బ్యాంకు సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలవపూడి సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ పెన్మెత్స దుర్గాప్రసాదరాజు అన్నారు. కలవపూడి శివారు మోడీ గ్రామంలో రైతులు సంఘ సభ్యులు సమక్షంలో ఆదివారం కలవపూడి సొసైటీ మహాజనసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వార్షిక బడ్జెట్ ని రైతులకు చదివి వినిపించారు. అనంతరం చైర్మన్ ప్రసాదరాజు మాట్లాడుతూ సొసైటీ సంఘాల పురోగతిలో రైతులు పాత్ర కీలకమన్నారు. తమ సొసైటీ పరిధిలోని రైతులంతా సకాలంలో రుణాలను చెల్లించడం వల్ల గత 15 ఏళ్లగా జిల్లాలోని మొదటిస్థానంలో నిలిచిందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని రైతులకు వ్యవసాయ రుణాలు మొత్తాన్ని పెంచే విధంగా తీర్మానం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా సొసైటీ పరిధిలోని గ్రామాల్లోని చిరు వ్యాపారులకు ఎలాంటి షూరిటీ లేకుండా రూ.50 వేల వరకు రుణ సదుపాయాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సొసైటీలో బంగారంపై తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తున్నామని, బ్యాంకులో ఉన్న లాకర్ల చార్జీని కూడా తగ్గించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు, రైతులు సద్వినియోగపరచుకోవాలన్నారు. డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు కలవపూడి సొసైటీ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్ జి.సత్యనారాయణ, సొసైటీ సీఈవో కనుమూరి నరసింహరాజు(మణి) తదితరులు పాల్గొన్నారు.

భీమవరం టీడీపీలో వేడెక్కుతున్న విభేదాలు

సాక్షి, భీమవరం: భీమవరం తెలుగుదేశంపార్టీలోని విభేదాలు రోజు రోజుకు వేడెక్కుతున్నాయి. పట్టణ పార్టీ అధ్యక్ష ఎన్నికను పార్టీ జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి తన స్వార్థం కోసం ఎంపిక చేశారన్న ఆరోపణల నేపథ్యంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చెంనాయుడు జన్మదిన వేడుకలు ఆదివారం వేరు వేరు కుంపట్లలో నిర్వహించడం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. అచ్చెంనాయుడు పుట్టిన రోజు వేడుకలను పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించగా దానికి వ్యతిరేకంగా పార్టీ సీనియర్ నాయకుడు చిరుకూరి రామకృష్ణ చౌదరి నేతృత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరో చోట నిర్వహించారు. పార్టీ పట్టణాధ్యక్ష ఎన్నిక వ్యవహారం ఒక కొలిక్కి రాకముందే సీతారామలక్ష్మికి వ్యతిరేకంగా అచ్చెంనాయుడు జన్మదిన వేడుకలు వేరుగా నిర్వహించడంతో పార్టీ విభేదాలు ఏ స్థాయికి చేరతాయోనని గుసగుసలు వినిపిస్తున్నాయి.

శాసనసభలో తీర్మానం హర్షణీయం



భీమవరంలో హర్షం వ్యక్తం చేస్తున్న క్రైస్తవ నాయకులు



వీరవాసరంలో హర్షం వ్యక్తం చేస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: దళిత క్రైస్తవులను ఎస్సీల్లో చేర్చేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శాసన సభలో తీర్మానం చేయడం హర్షణీయమని క్రైస్తవ నాయకులు డాక్టర్ పట్టా దేవరాజ్, డాక్టర్ వర్గీస్ డేనియల్ అన్నారు. ఆదివారం బేతనీ చర్చ వద్ద జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గంటా సుందర్‌కుమార్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా ఇవ్వాలని అనేక పోరాటాలు, ఉద్యమాలు జరిగాయన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గొప్ప నిర్ణయం తీసుకున్నారన్నారు. సమావేశంలో పాక రతన్, జి.రాజశేఖర్, ఎం.కిషోర్ కుమార్, గొల్ల రాజ్ కుమార్, రొక్కాల సుబ్బయ్య, అద్దంకి డేవిడ్, జీడీ కరుణాకర్, పి.సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వీరవాసరంలో..

వీరవాసరం: క్రిస్టియన్లకు ఎస్సీ హోదా కల్పించాలని అసెంబ్లీలో తీర్మానం చేయడం ఎంతో ఆనందకరంగా ఉందని వైసిపి మాజీ మండల కన్వీనర్ నేతల జ్ఞాన సుందర్రాజు తెలిపారు. వీరవాసరంలోని సెయింట్ పాల్స్ చర్చ్ ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఎప్పుడు అండగా నిలుస్తామని వివరించారు. రిటైర్డ్ ఆర్డీవో నేతల ఆనందరాజు, బాబ్జి ,ఇజ్రాయిల్, సంఘ కాపరులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలనలో అందరికీ సమన్యాయం



పెదఅమిరం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతున్న పీవీఎల్

కాళ్ల: రాష్ట్ర ముఖ్యమంత్రి అందరివాడని అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఒకరేనని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు తెలిపారు. కాళ్ల మండలం పెదఅమిరం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏలూరు జిల్లా దెందులూరులో ఈనెల 25న డ్వాక్రా మహిళల ఆసరా నిధులు విడుదల చేశారన్నారు. ఈ పథకంలో భాగంగా నియోజవర్గంలో డ్వాక్రా అక్క చెల్లెమ్మలతో సమావేశాలు ఏర్పాటు చేసేందుకు పార్టీ నాయకులు తీర్మానం చేశామన్నారు. దానికి అనుగుణంగా నాలుగు మండలాల్లో ఉన్న లబ్ధిదారులతో కలిసి సమావేశాలు ఏర్పాటు చేయనున్నమన్నారు. ఈ నెల 31న ఉండి మండలంలో, ఏప్రిల్ 1 న పాలకోడేరు మండలం, 2న ఆకివీడు మండలం, 4న కాళ్ల మండలాల్లో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. బకాయిల భారంతో ఇబ్బంది పడుతున్న డ్వాక్రా మహిళలను ఆదుకుంటామని పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వారికి అండగా ఉన్నారన్నారు. సమావేశంలో కాళ్ల ఆకివీడు జెడ్పీటీసీ సభ్యులు పచ్చిగోళ్ల సోమేశ్వర రావు, వేగేశ్న వెంకటరాజు, ఎంపీపీ భూపతి రాజు చంటి రాజు, పార్టీ నాయకులు పెనుమత్స విశ్వనాథరాజు, వేగేశ్న జయ రామ కృష్ణంరాజు, కటారి కేశవ, గణేశ్న రాంబాబు, గుండుగోలు ధనరాజు, జగ్గరోతు విజయ్, నంద్యాల సీతారామయ్య, గుండా సుందర రామమూర్తి నాయుడు, హుస్సేన్, గోళ్ల సత్యనారాయణ, మోరా జ్యోతి రెడ్డి, తానంకి నాగరాజు, మన్నె పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

మానవతా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



ఫ్రీజర్‌ను ప్రారంభిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ మహేశ్వరరావు

సాక్షి, భీమవరం: మానవతా స్వచ్ఛంద సాంఘిక సేవా సంస్థ భీమవరం శాఖ ప్రారంభోత్సవం, నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాలు పట్టణంలోని ఆర్యవైశ్య వర్గ సంఘ భవనంలో ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి సంస్థ విస్తరణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సాగిరాజు జానకిరామరాజు అధ్యక్షత వహించగా జిల్లా అధ్యక్షుడు రామిశెట్టి గంగాధర్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన కమిటీ సభ్యులకు సంస్థ విధులను, నిర్వహించే కార్యక్రమాలను, బాధ్యతలను తెలియజేశారు. వేదికపై వబిలిశెట్టి వెంకటేశ్వరరావు, కంతేటి వెంకటరాజు, ఇందుకూరి ప్రసాదరాజులు రాష్ట్రంలో మానవతా సేవా సంస్థ అందిస్తున్న సేవలను తెలియజేస్తూ మాట్లాడారు. భీమవరం శాఖ అధ్యక్ష, కార్యదర్శులుగా బుద్ధరాజు వెంకటపతి రాజు, కారుమూరి చినబాబు, కోశాధికారిగా సన్నిధి నాగభూషణం,సహాయ కార్యదర్శిగా యేలేటి న్యూటన్, కార్యవర్గ సభ్యులుగా అల్లు శ్రీనివాస్, గొన్నబత్తుల మల్లేశ్వర రావు, మంతెన రూన్సీలతో ప్రమాణ స్వీకారం చేయించారు. సంస్థకు డాక్టర్ సుంకర ముసలయ్య అందించిన మార్చురీ ఫ్రీజర్‌ను జిల్లా డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ మహేశ్వరరావు ప్రారంభించారు. ఈ సమావేశంలో వసుధ ఫౌండేషన్ కృష్ణంరాజు, ఆదిత్య కృష్ణంరాజు, డీవీఎస్ చంద్రాజి పాల్గొన్నారు.

ప్రజాశీస్సులే సీఎం జగన్‌కు కొండంత అండ



వీరపేరంటాలమ్మ ఆలయం వద్ద మాట్లాడుతున్న రామరాజు

ఉండి: ప్రజాశీస్సులే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కొండంత అండగా ఉంటాయని టీటీడీ మాజీ సభ్యుడు గోకరాజు రామరాజు అన్నారు. మండలంలోని వెలివర్రు వీరపేరంటాలమ్మ అమ్మవారి 70వ జాతర మహోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం ఆలయ చైర్మన్ మంతెన రంగరాజు, గ్రామ సర్పంచ్ పెన్మత్స అంజనీదేవి, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు ముదునూరి కొండరాజు, కోళ్ళపల్లి సతీష్‌రాజు రామరాజు ఆధ్వర్యంలో రామరాజు పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ కోళ్ళపల్లి సతీష్‌రాజు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లూరి వెంకట్రాజు, ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ సభ్యురాలు రణస్తుల కనకదుర్గ, రణస్తుల మహంకాళి,రాష్ట్ర జానపద కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు,ఉండి ఉప సర్పంచ్ గొట్టుముక్కల కళ్యాణ్‌వర్మ,రాయి సతీష్, అంగర రాంబాబు, శేషాద్రి శ్రీను, ఎంపీటీసీ సభ్యులు త్రిమూర్తులు, కేశవకుమార్ పాల్గొన్నారు.

నేడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్పందన

నరసాపురం: స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహిస్తామని సబ్‌కలెక్టర్ ఎం.సూర్యతేజ ఆదివారం విలేకరులకు తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి ప్రజల నుంచి ఫిర్యాదులు విజ్ఞప్తులు తీసుకుంటామని పేర్కొన్నారు. డివిజన్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

నేటి నుంచి ఎన్నార్పీ అగ్రహారంలో ఆధార్ సెంటర్ సేవలు

ఉండి: అన్ని ప్రభుత్వ సేవలు,సంక్షేమ పథకాలు నిరంతరాయంగా అందాలంటే ఆధార్‌కార్డు అప్‌డేట్ చేయించుకోవడం తప్పనిసరి అని ఎంపీడీవో ఏవీ అప్పారావు ఆదివారం తెలిపారు. ఆధార్ సమస్యల వల్ల చాలా మంది ప్రభుత్వ పథకాలు కోల్పోతున్నారని అందుకే ఆధార్ అప్‌డేట్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. దీనిలో భాగంగా ఉండి మండలం ఎన్నార్పీ అగ్రహారం గ్రామ సచివాలయం వద్ద సోమవారం నుంచి బుధవారం వరకు మూడు రోజుల పాటు ప్రతీ రోజు ఉదయం 10 గంటల నుంచి ప్రత్యేక ఆధార్‌సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. 2016కు ముందు ఆధార్‌కార్డు పొందనవారంతా తప్పనిసరిగా తమ ఆధార్‌కార్డును అప్‌డేట్ చేయించుకోవాలని సూచించారు. ఈ ఆధార్ సేవలను పొందేందుకు గాను ఫోన్ నంబర్ లింక్ చేసుకోవాలంటే రూ.50 చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. మండలంలోని మిగతా గ్రామాల్లో కూడా ఆధార్ అప్‌డేట్ సెంటర్‌లు త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు.

సంగాలమ్మ సేవలో పీవీఎల్

ఉండి: మండలంలోని కలిగొట్ల గ్రామ దేవత సంగాలమ్మ అమ్మవారి 54వ జాతర మహోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం గ్రామంలోని అమ్మవారి ఆలయం వద్ద నిర్వహకులు అన్నసమారాధనా కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు చింతలపాటి రఘు తదితరుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా మనశ్శాంతి,సంతోషం కలుగుతాయని దేవుని ఆశిస్సులు అందుకుంటామన్నారు. అన్న సమారాధనలో గ్రామంలోని భక్తులతో పాటు సమీపం గ్రామాలైన ఆరేడు,పాందువ్వ, కోలమూరు,సరిపల్లే, గణపవరం తదితర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

నేడు 104 వాహనం ప్రారంభం

రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యంపై మరింత శ్రద్ధ తీసుకుంటూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 104 వాహనాలను అందజేసింది. దీనిలో భాగంగా యండగండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అందించిన 104 వాహనాన్ని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తారని మండల వైద్యాధికారి డాక్టర్ పీ ధర్మతేజ్ తెలిపారు. అలాగే ఉండి పీహెచ్‌సీ వద్ద స్థానిక ఎమ్మెల్యే రామరాజు మరో వాహనాన్ని ప్రారంభిస్తారని ఆయన

ఆర్థోపెడిక్ ఆస్పత్రి ఏర్పాటు అభినందనీయం



ఆర్థోపెడిక్ ఆస్పత్రిను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేగ్రంధి శ్రీనివాస్

భీమవరం(ప్రకాశం చౌక్): భీమవరం డీఎన్నార్ కళాశాల రోడ్డులో సత్యం ఆర్థోపెడిక్ మెడిసిన్ అండ్ సర్జన్ హాస్పటల్‌ను ఆదివారం శాసన మండలి చైర్మన్ కోయ్యే మోషేన్ రాజు, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయిలో భీమవరంలో సత్యం ఆర్థోపెడిక్ ఆస్పత్రి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. 23 ఏళ్లగా వైద్యులగా సేవలు అందిస్తున్న డాక్టర్ వీవీజే సోమరాజు మరింత మెరుగైన, అధునిక టెక్నాలజీ ఉపయోగించుకుని వైద్య సేవలు అందించే విధంగా ఆస్పత్రిను సిద్ధం చేయడం బాగుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివ రామరాజు, గోకరాజు రామరాజు, వేగిరాజు రామకృష్ణంరాజు, భూపతిరాజు శ్రీనివాసవర్మ, మేదిద జాన్సన్, గాదిరాజు సత్యనారాయణరాజు (బాబు), మెంటే పార్థసారధి, ధర్మిక పరిషత్ సభ్యులు మంతెన రామ్ కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా చలోఢిల్లీ



జీపు జాతలో మాట్లాడుతున్న జక్కంశెట్టి సత్యనారాయణ

ఆకివీడు: కేంద్రంలోని మోడీ ప్రభుత్వ ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు. చలో ఢిల్లీ విజయవంతానికి జిల్లా స్థాయి ప్రచారంలో భాగంగా జీపు యాత్ర ఆదివారం ఆకివీడు వచ్చింది. స్థానిక వైఎస్సార్ సెంటర్‌లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజల సమస్యల్ని గాలికి వదిలేసిందన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ ప్రభుత్వ పాలన కొనసాగుతోందని ఆరోపించారు. 5న జరిగే ఢిల్లీ ప్రదర్శనలో కార్మికులు, కర్షకులు హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కె.తవిటినాయుడు, ఆకుల హరేరామ్, మామిడిశెట్టి ఆంజనేయులు, షేక్ వలీ, మల్లిపూడి ఆంజనేయులు, గౌరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

రేపు ఆశీల వేలం పాటలు

ఆకివీడు: నగర పంచాయతీ పరిధిలో 1.4.2023 నుంచి 31.3.2024వ తేదీ వరకూ గజిట్ నోటిఫికేషన్‌కు లోబడి ఆశీలు వసూలు చేసుకునేందుకు మంగళవారం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు నగర పంచాయతీ కమిషనర్ సీహెచ్ తిరుమలరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర పంచాయతీ పరిధిలోని రోజువారీ మార్కెట్ (కారు స్టాండ్‌తో కలిపి), వారపు సంత మార్కెట్, కబేళా పాట, రోజువారీ మార్కెట్ సందలి ఖాళీ ఉన్న షాపులు, పాత పేపర్లు వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వేలం పాటకు ముందుగా నిర్దేశిత సాల్వెన్సీ ధ్రువపత్రం, ఈసీ సమర్పించాలని సూచించారు. వేలం పాటలో పాల్గొనేవారు ముందుగా రూ.100 స్టాంపు పేపరును సమర్పించాలన్నారు.

నేడు శ్రీరామపురంలో పశువైద్య శిబిరం

భీమవరం అర్బన్: మండలంలోని శ్రీరామపురం గ్రామంలో సోమవారం పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా నివారణ టీకాలు వేయనున్నట్లు మండల వెటర్నరీ వైద్యులు పి.పుండరీబాబు ఆదివారం తెలిపారు. ఉదయం నుంచి పశు వైద్య సిబ్బంది మూడు నెలలు పైబడిన ఆవులు, గేదెలకు వ్యాధి సోకకుండా టీకాలు వేస్తారని తమ పశువులను మేతకు వదలకుండా పశుపెంపకం దారులు టీకాలు వేయించాలని కోరారు.

రేపు ఉచిత గుండె వైద్య శిబిరం

భీమవరం (ప్రకాశంచౌక్): పిల్లల గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించి ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం సాయంత్రం మేంటేవారి తోటలోని, అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ వైద్య సహాయ కేంద్రం (సుందరయ్య భవనం)లో నిర్వహిస్తున్నట్లు వి.రాధాకృష్ణ, వసుధ ఫౌండేషన్ కన్వీనర్ ఇందుకూరి ప్రసాదరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడకు చెందిన పిల్లల గుండె వైద్య నిపుణులు డాక్టర్ కె.విక్రమ్ (ఇంటర్ వెన్షనల్ పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్) పిల్లలను పరీశీలన చేసి అవసరమైన వారికి పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు . 15 సంవత్సరాలలోపు వయసు గల చిన్నారులకు మెడికల్ క్యాంపులో ఉచిత పరీక్షలు, చికిత్స కు వైద్య సహాయం అందిస్తారని తెలిపారు. వైద్య శిబిరాన్ని భీమవరం, భీమవరం చుట్టు పక్కల ప్రాంతాల వారు వినియోగించుకోవాలని కోరారు.

పేకాట, కోడిపందేల స్థావరాలపై దాడి

పాలకొల్లు అర్బన్: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం కోడి పందాలు, పేకాట స్థావరాలపై దాడి చేసి 13 మందిని అదుపులోకి తీసుకున్నట్లు రూరల్ ఎస్సై కె శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఉల్లంపర్రులో కోడి పందాలు ఆడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరి నుంచి ఒక కోడి పుంజు, రెండు కోడి కత్తులు, 9 సెల్ ఫోన్లు, మూడు మోటార్ సైకిళ్లు, రూ.23,500 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే లంకలకోడేరులో పేకాట స్థావరంపై దాడి చేసి నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి వీరి నుంచి రూ.1600 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.